



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 09 జూలై 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 09


## వైఎస్ఆర్‌కి నివాళులర్పించిన

# మాజీ సిఎం జగన్

### తండ్రి సమాధి వద్ద నివాళులు



వేంపల్లె మేజర్ న్యూస్:

ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధికి మాజీ సిఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం వైఎస్ఆర్ 76వ జయంతి సందర్భంగా తల్లి విజయమ్మ, సతిమణి భారతీ, కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలతో నివాళి అర్పించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించుకున్నారు. అలాగే వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మాజీ సిఎం జగన్‌తో పాటు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయి నేతగా

# డా.వైఎస్ఆర్

### తండ్రికి నివాళులర్పించిన తనయ షర్మిలారెడ్డి



2లో

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

### పేదరిక నిర్మూలనే.. రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం - ప్రజలకు పారదర్శక పాలన అందించడమే ప్రధాన లక్ష్యం

### జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత - 10న జిల్లా వ్యాప్తంగా పేరెంట్ కమిటీ మీట్స్ ను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** సమాజంలో పేదరికాన్ని సమూలంగా దూరం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని, సూపరిపాలంలో భాగంగా ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రజల కోసం పని చేస్తోందని.. ఆ దిశగా జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని. రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ లు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారసులుగా ఉన్న అధికారులు.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగ నష్టాలను పూడ్చుకుంటూ, ఉద్యోగులకు జీతాలు అందిస్తూ రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా తుడిచి పెట్టే లక్ష్యంతో పి4 కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా.. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమ పథకాలను సంతృప్త స్థాయిలో ప్రజలకు అందిస్తూనే గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ నష్టాలను పూడ్చుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తోందని.. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు పారదర్శక పాలనను ...మిగతా 2పేజీలో

## ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నదే

# చంద్రన్న లక్ష్యం

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలన్నదే చంద్రన్న లక్ష్యమని, ఆ దిశగా సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్నారని టిడిపి రాష్ట్ర పొలిట్ సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నగరంలోని 28, 29 డివిజన్లో పర్యటించి, రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి, సమస్యలను ప్రజలను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పాలన సాగిస్తుందని చెప్పారు. హామీ ప్రకారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులకు, వితంతువులకు రూ, 4000. దివ్యాంగులకు రూ, 6000. కిడ్నీ, కాలేయం, తల సేమియా బాధితులకు రూ, 10000, పూర్తి అంగవైకల్యం ఉన్నవారికి ..మిగతా 2వపేజీలో

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

అందించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందుకుని స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారం దిశగా వైఎస్ఆర్ కడప జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై... అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇరువురూ సమన్వయంతో పనిచేసి పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నారు. అధికారులు విధులు సక్రమంగా నిర్వహించి జిల్లా అభివృద్ధికి పాటుపడాలన్నారు. పథకాల అమలు విషయంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

**అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి..**

నేనుజిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని ఇంచార్జి కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా ఇంఛార్జి మంత్రికి వివరించారు. గత సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై దాదాపు అన్నింటినీ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో అన్ని రకాల ఇరిగేషన్ కాల్వల పనులను, గ్రామీణ రోడ్లు, కాంపౌండ్ వాల్స్, స్మశానాల ప్రహరీలు వంటి నిర్మాణాలను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పూర్తి చేయడం జరిగిందన్నారు. అధిక మొత్తంలో మెటీరియల్ కాంపోనెంట్స్ ను వినియోగిస్తూ.. అన్ని రకాల ప్రాధాన్యత పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రత్యేకించి అన్ని మండలాల్లో మినీ గోకులం షెడ్లతో పాటు, ఆయా గ్రామాల్లో రైతుల డిమాండ్ ను బట్టి.. చిన్న చిన్న జీవాల షెడ్లను కూడా ఎన్ఆర్ఈజీఎస్ పనుల ద్వారా చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే వాటర్ షెడ్ల నిర్మాణము కోసం ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల బలోపేతానికి బ్యాంకర్ల సహకారం చక్కగా అందుతోందని, డిఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని గ్రూపులకు వారి లావాదేవీల స్థితిని బట్టి అత్యధికంగా బ్యాంకు లింకేజీ రుణాలు, వ్యక్తిగత రుణాలు అందజేయడం జరుగుతోందనన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా.. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ను వాడి, విద్యుత్ బిల్లుల ఖర్చును తగ్గించేలా.. చర్యలు చేపడుతున్నాం అన్నారు.

**గండికోటలో 44 టీఎంసీల నీటిని నిల్వ..**

జిల్లాలోని గండికోట ప్రధాన రిజర్వాయర్ లో 37.99 టీఎంసీల నీరు నిల్వ ఉందని... ఆగస్టు చివరి నాటికి దాదాపు 44 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉందని.. రానున్న రబీ సీజన్ కు కూడా సరిపడా సాగునీరు, తాగునీటికి ఎలాంటి కొరత లేదన్నారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ సిస్టమ్ ద్వారా.. ఎఫ్పిఓ ల ద్వారా సరఫరా చేయడానికి, ఉచితంగా వేరుశెనగ, ఆముదం విత్తనాల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే.. అన్ని రైతు సేవా కేంద్రాల్లో అన్ని రకాలైన ఫెర్టిలైజర్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో 6 ప్రధాన మేజర్ రిజర్వాయర్లలో 90 శాతం పైగా నీరు నిల్వ ఉందని.. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సాగు తోపాటు, పలు గ్రామాలకు, పట్టణాలకుఈ వేసవిలో ఎలాంటి తాగు నీటిని ఎద్దడి లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అలాగే.. జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు సంబంధించి.. చేపట్టిన భూసేకరణ పనులు, అవార్డు రిలీజ్ వంటి ప్రక్రియలు ప్రణాళిక ప్రకారం, ప్రాధాన్యత క్రమంలో చేపట్టడం జరుగుతోందన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా ఎంజిఎన్ఆర్ఈ జిఎస్ నిధుల ద్వారా జిల్లాలో చేపడుతున్న 1341 పనులకు సంబంధించి రూ. 117.12 కోట్లతో చేపట్టిన పనులు 51.92 శాతం మేరా పూర్తయ్యాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లాలో 12 పనులకు సంబంధించి రూ. 130.19 కోట్లతో వివిధ దశల్లో కొనసాగుతున్నాయన్నారు.



**10న పేరెంట్ కమిటీ మీట్స్..**

ఈ నెల 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని పాఠశాలల్లో అత్యంత ప్రాధాన్యతతో పేరెంట్ కమిటీ మీట్స్ నిర్వహిస్తున్నట్లు.. ఈ కార్యక్రమాన్ని సంబందిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పేరెంట్స్ ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనేక అంశాలపై అధికారులతో సమీక్షించడం జరిగింది. సమస్యాత్మకంగా ఉన్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా నిర్మించే గోకులం భవనాలు, ఎన్టీఆర్ హౌసింగ్ పథకం ద్వారా నిర్మించే గృహాలకు.. సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తే.. పథకం అమలు సమర్థవంతంగా అమలు అవుతుందన్నారు. అలాగే.. అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ సహాయకులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో నిరుపయోగంగా, లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా.. నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ గృహాలు, టిడ్కో గృహ సముదాయాలను అవసరం ఉన్న లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని.. మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**రైతులకు మినీ గోకులల నిర్మాణం...**

కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. కడప కార్పోరేషన్ పరిధిలోని రైతులకు మినీ గోకులల నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, వాటి వల్ల ఒనగూరే లబ్ధిపై సంబందిత శాఖల అధికారులు సచివాలయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించక పోవడంతో ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలకు వందల కొద్దీ అర్జీలు అందుతున్నాయన్నారు. ఎన్టిఆర్ హౌసింగ్ పథకానికి సంబంధించి ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. మైదుకురు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాలో సీజన్ల వారీగా పండిస్తున్న పం టలపై తెగుళ్ల నివారణ, ఎరువుల వాడకం సాగుబడి యాజమాన్యంపై రైతుల్లో పూర్తి స్థాయి అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆ దిశగా వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని మంత్రికి తెలియజేసారు. రైతులకు ఎంత మేలు చేసినా తక్కువే అని.. వారికి లాభాలు చేకూర్చేందుకు ఉన్న ప్రతి అవకాశాన్ని జిల్లా రైతులకు సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్య రెడ్డి మాట్లాడుతూ సదరం ఎంట్రీలు ఆన్ లైన్‌లో. మూడు సార్లు చేస్తే తర్వాత ఎంట్రీలు చేయడానికి సైట్ లో అవకాశం లేదని ఈఈ సాంకేతిక సమస్యని పరిశీలించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పౌర సరఫరాల శాఖలో జిల్లాలో చాలావరకు లబ్ధిదారులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, సబ్సిడీ గ్యాస్, రేషన్ సరుకుల పంపిలోను, అలాగే రేషన్ కార్డులు పొందడంలోను ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. మంత్రిగారు ఈ విషయంపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వరనాయుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి సమీక్షా సమావేశం



**చాపాడు, మేజర్‌న్యూస్:** చాపాడు మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ పురోగతి సూచిక పై ఎంపీడీవో వీర కిషోర్ ఆధ్వర్యం లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్స్, ఎఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో మండల తహశీల్దారు రమకుమారి, మండల విద్యాశాఖాధికారులు రవిశంకర్, మెడికల్ ఆఫీసర్ మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్స్, ఎఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొని పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ పొందియున్నారు.

## అధ్యాపకురాలి ఆత్మహత్యా యత్నానికి కారకులైన వనిపెంట బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీర పోగు రవి**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వనిపెంట మండలంలోని ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న నిర్మల వేధింపులు భరాయించలేక అక్కడే చదువు బోధిస్తున్నటువంటి జ్యోతి అనే బయాలజీ అధ్యాపకురాలు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగించడం జరిగింది. అధ్యాపకురాలు వివరణ మేరకు గత ఎనిమిదేళ్లుగా ఉద్యోగం సక్రమంగా చేసుకుంటున్నా కూడా కులం పేరుతో, తక్కువ స్థాయితో ప్రతిసారి సూటిపోటి మాటలతో మాట్లాడుతూ వేధింపులు చేస్తుందన్నారు. పాఠశాలలో జరిగే ప్రతి విషయాన్ని తానే బయటకు చెప్తున్నారని అన్న అనుమానంతోనే వేధింపులు చేస్తున్నారన్నారు. విద్యార్థుల పైన కూడా కక్ష పూర్వకంగా వేధించే వారిని విద్యార్థులు తల్లిదండ్రులు వచ్చినా కూడా వారిని గౌరవించకుండా అగౌరపరుస్తూ ప్రవర్తించే వారన్నారు. అధ్యాపకురాలికి మూడు నెలల పాప ఉన్నప్పటికీ కూడా ప్రతి క్లాస్‌కి క్రమం తప్పకుండా విద్యను బోధించేవారు అన్నారు. ఒక పాఠశాలను క్రమశిక్షణలో పెట్టాల్సినటువంటి ఉన్నత ప్రిన్సిపల్ స్థాయిలో ఇలా వ్యవహరిస్తే రాబోవు రోజుల్లో విద్యార్థులు చదువుకు దూరమై పాఠశాలలను మూసుకోవాల్సి వస్తాయని. కావున ఇప్పటికైనా కూడా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి కారకులైన ప్రిన్సిపాల్ గారిపై, ఇతర అధ్యాపకులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయి నేతగా డా.వైఎస్ఆర్

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** తన సంక్షేమ పాలన ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయి నేతగా డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్రా వేసుకున్నారని ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. మంగళవారం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకుని తల్లి విజయమ్మతో కలిసి తండ్రికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ పనిచేశారని, ఎనలేని కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నారన్నారు. రాష్ట్రంలో కాకుండా దేశంలోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు వైఎస్ఆర్ కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన పరిపాలన, పథకాలతో కోట్ల మంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, జలయజ్ఞం లాంటి పథకాలు వైఎస్సార్ మార్క్ అని అన్నారు. ఆయన చనిపోతే, ఆయన అభిమానులు 700 మంది ప్రాణాలు వదిలారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ మరణం తర్వాత హైదరాబాద్ లోని మెమోరియల్ ఏర్పాటు కలగానే మిగిలిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి లేఖలు రాసినట్లు తెలిపారు. వైఎస్ఆర్ మెమోరియల్ ఏర్పాటుకు విజ్ఞప్తి చేశారన్నారు. ఈ విషయం తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి, పులివెందుల సమన్వయకర్త ధృవకుమార్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నదే చంద్రన్న లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)


రూ, 15000 చప్పున 65 లక్షల మందికి లబ్ధి చేకూర్చిన ఘనత కూటమి ప్రభుత్వం దేని చెప్పారు. గత ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, అవినీతి, భూకబ్జా, ఇసుక మాఫియా చేసి, వ్యవస్థ నిర్వీర్యం వారొచ్చి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని తీవ్ర స్థాయిలో వైసీపీ పాలనపై నిప్పులు గుప్పించారు. దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు చెప్పినట్లు అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం అమలవుతుందన్నారు. గత ప్రభుత్వంలో నడవలేని రోడ్లపై, ప్రజలు అవస్థలు పడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ఇన్చార్జిలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు మైదుకూరులో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే బస్టాండ్ ఆవరణంలోని వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి జన్మ దినాన్ని రైతు దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని అన్నారు. పేదల పెన్నిధి పక్షపాతి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ఈరోజుటికి కూడా కొనసాగుతున్నాయని అన్నారు. ఆరోగ్య శ్రీ,, ఫీజు రీ ఇంబర్స్ మెంట్ లాంటి పథకాలే కాకుండా మరెన్నో పథకాలను ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టాండం జరిగిందన్నారు. నేటికీ ఆ పథకాలు కొనసాగుతున్నాయని తెలిపారు. దివంగత నేత నేటికీ ప్రజలల్లో చరగని ముద్ర వేసుకున్నరన్నారు. అనంతరం ఖాజీపేట మండలానికి చెందిన ఆదర్శ రైతు రామకృష్ణారెడ్డి ఆయన ధర్మ పత్ని లక్ష్మీదేవిని శాలువా మరియు పూలమాలాలతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ రఘురామిరెడ్డి,, జడ్పీటీసీ అట్లూరు సుబ్బారెడ్డి,పట్టణ అధ్యక్షులు కె.సి లింగన్న,మూలే భరత్ రెడ్డి, షరీఫ్, దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి,చాపాడు ఎంపీపీ తెలిదెల లక్షుమయ్య,ఖాజీపేట రాఘవ రెడ్డి, ఖాజీపేట, దువ్వూరు, బి. మఠం, చాపాడు, మైదుకూరు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసన్న పల్లె, గుండాపురం దళితుల భూ సమస్యను పరిష్కరించాలి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠం మండలంలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీలోని నరసన్న పల్లె, చౌదరివారిపల్లె పంచాయతీలోని గుండపురం గ్రామాల ఎస్సీ మాదిగలకు భూములు చూపడం లో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కు బాధితులతో కలిసి అర్జీ లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2007 సం" లో సోమిరెడ్డిపల్లె రెవెన్యూ పొలంలో దాదాపు 263 మంది లబ్ధిదారులకు 400 ఎకరాలు ఎస్సీ,ఎస్టీ,బిసి లకు కేటాయించి పట్టాలు ఇవ్వడం జరిగింది అందులో కొంతమందికి భూములు చూపించి ఆన్లైన్ చేయడం జరిగినది. నరసన్న పల్లె ఎస్సీ కాలనీకి చెందిన దాదాపు 120 మందికి పట్టాలు అయితే ఇచ్చారు కానీ భూములు చూపించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆయన అన్నారు. ఈమధ్య కాలంలో మఠంలోని స్మశాన వాటికలో ఆక్రమణలు తొలగించి అక్కడ ఉన్న వారిని ప్రత్యామ్నాయంగా ఎస్సీల భూముల్లో చేసుకోండి అని రెవెన్యూ అధికారులు అనడం బాధాకరం. స్మశాన వాటికను ఆక్రమించడమే నేరం. అలాంటివారిపై చర్యలు తీసుకోకపోగా ఎస్సీల భూముల్లోకి పంపడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జిల్లా కలెక్టర్ చొరవచేసి ఎస్సీలకు కేటాయించిన పట్టాలకు సంబంధించిన భూమిలో సబ్ డివిజన్ చేసి హద్దులు చూపించి ఆన్లైన్ చేయాలని ఆయన రెవెన్యూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సోమిరెడ్డి పల్లె నారాయణ, చేజర్ల రవి, ఆశ వర్కర్ రానెమ్మ, సోమిరెడ్డి పల్లె మరియు నరసన్న పల్లె గుండాపురం భూభాదిత కుటుంబాలు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్బంగా బుక్స్ పంపిణి

## వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు డి.వి.శశికాంత్ రెడ్డి




తొండూరు, మేజర్‌న్యూస్ : సంక్షేమ రారాజు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా బతికి ఉన్న మహోన్నతమైన వ్యక్తి మన దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్బంగా ఊడవగండ్ల గ్రామ సర్పంచ్ దాసరి ప్రతిమ ఆదేశాల ప్రకారం తొండూరు మండలం ఊడవగండ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరం అయినంటువంటి నోట్ బుక్స్, పలక, పెన్నులు, పెన్సిల్ వారికి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కడప జిల్లా వైస్సార్సీపీ వైస్ ప్రెసిడెంట్ డి.వి. శశికాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా డి వి శశికాంత్ రెడ్డి మాట్లాడుతు డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్బంగా ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్, పలక, పెన్నులు, పెన్సిల్ మరియు వారికి అవసరం అయినటువంటి వస్తువులను పంపిణి చేయడానికి ముఖ్య అతిధులుగా నన్ను ఆహ్వానించినటువం ఊడవగండ్ల గ్రామ సర్పంచ్ దాసరి ప్రతిమ కి పాఠశాల ఉపాధ్యాలకు గ్రామ పెద్దలకు ధన్యవాదములు తెలియజేశారు.

# వేములలో ఘనంగా మాజీ సిఎం వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలు



వేముల, మేజర్‌న్యూస్: దివంగత ముఖ్యమంత్రి, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు వేముల మండలం లోని స్థానిక వేముల లో కడప పులివెందుల ప్రధాన రహదారి పక్కన వైయస్సార్సీపి వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబ శివ రెడ్డి,నాగేళ్ళ సత్య ప్రభావతమ్మ,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి, వేముల మండల అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వేముల మండలం మహిళా అధ్యక్షురాలు పేర్ల రమాదేవి, యువజన విభాగం సభ్యులు చల్లా సునీల్ కుమార్,ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి.ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి,కొబ్బరి కాయ కొట్టి, నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి వేముల మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబ శివరెడ్డి, నాగెళ్ళ సత్య ప్రభావతమ్మ, వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాట్లాడుతూ వైయస్సార్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, నిరంతరం ప్రజల కోసం తపించే వ్యక్తి అన్నారు, పాలనాదక్షత రాజనీతి, మానవతా, దార్శనికత లతో సమున్నత శిఖరం గా ఎదిగి, తరతరాలకు తరగని స్ఫూర్తిగా నిలిచిన, మాట తప్పని మడమ తిప్పని, మహోన్నత నేత మన ప్రియతమ దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ అని వారు కొనియాడారు,వైఎస్ఆర్ పేదల ముఖ్యమంత్రి అని అన్నారు. వైయస్సార్ 76 వ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు, వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తూ, మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు మన వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని వారు పేర్కొన్నారు.మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహాలను పుల మాలలు వేసి నివాళులు అర్పించారు,వేముల మండలం లోని స్థానిక పెండ్లూరు గ్రామం నందు సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షుడు పే రం గంగిరెడ్డి,నిరంజన్ రెడ్డి ఆద్వర్యం లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు,అనంతరం కేకు కట్ చేశారు,గ్రామము లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం విశేషం.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైఎస్సార్సీపీ యువ నాయకులు పెండ్లూరు సర్పంచ్ నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి,కల్లూరు నిరంజన్ రెడ్డి,వైస్ ఎంపీపీ మల్ రెడ్డి,పెద్ద జూటరు ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,విశ్వం,విజయ భాస్కర్ రెడ్డి,రామ సుబ్బారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, నాగభూషణం,నారాయణ స్వామి, వేముల సర్పంచ్ సాకే నగప్పా,చెన్నారెడ్డి,వేమ నారాయణ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీ ర,శివారెడ్డి,నగప్పా,బ్రహ్మము రెడ్డి ,జర్మీయ,అర్జున్ ,మునిరు,గంగిరెడ్డి,శివ శంకర్ రెడ్డి, ముస్కిన్, రెడ్డెయ్య,ఇమ్రాన్,సోహైల్,సర్పంచ్ లు ఎంపీటీసీ లు ,నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# బాలిక కుటుంబాన్ని ఆదుకుంటాం

## టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి పరామర్శ



వేంపల్లె, మేజర్‌న్యూస్: చింతలమడుగుపల్లి గ్రామంలోని పక్కీరపల్లి కి చెందిన బాలిక కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి అన్నారు. మంగళవారం కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సయ్యద్ సుమయ్యని బిటెక్ రవి పరామర్శించారు. వివరాల్లోకి వెళితే సోమవారం ఆ గ్రామానికి చెందిన సయ్యద్ మాబువల్లి కుమార్తె సయ్యద్ సుమయ్య గొర్రెలు మేపు కోసం వెళ్లినప్పుడు, ఆ బాలికను కొందరు యువకులు వెంబడించడంతో కొండ ప్రాంతాల్లోకి వెళ్లడం, కొన్ని గంటల పాటు అదృశ్యం కావడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు రంగప్రవేశం చేసి బాలిక సుమయ్య ని తల్లిదండ్రులకు అప్పగించారు. అనంతరం అక్కడ నుంచి వైద్య పరీక్షల కోసం కడప రిమ్స్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బిటెక్ రవి అక్కడికి చేరుకుని బాలికతో పాటు తల్లిదండ్రులను పరామర్శించి, ధైర్యాన్ని కల్పించారు. అలాగే నిందితులను కఠినంగా శిక్షించేలా పోలిసులు చర్యలు తీసుకుంటారని హామి ఇచ్చారు. బాలిక అదృశ్యంపై పోలిసులు కనబరచిన పనితీరు పట్ల అభినందించారు. అంతేకాకుండా పోలిసు స్టేషన్ పై అల్లరి మూకలు దాడి చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్టి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నాయకులు డక్కారమేష్, మహమ్మద్, వేమాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైనిక్ అధికారికి ఘనసన్మానం

## జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.వి. రావు.





కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : నూతనంగా జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారిగా బాధ్యతలను స్వీకరించిన వి భక్తవత్సల రెడ్డి ని జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ సైనిక బోర్డు మెంబర్ కేవీ రావు పూలదండను వేసి, దుశ్యాలతో ఘనంగా సత్కరించారు అనంతరం ఇక్కడ ఇంచార్జ్ గా పనిచేస్తున్న సైనిక్ అధికారి ఎండి రజాక్ ఖాన్ చిత్తూరు సైనిక వెల్ఫేర్ సూపర్ డెంట్ గా బదిలీ అయిన రజాక్ ఖాన్ ను పూలదండలతో, దుశ్యాలవతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి వి భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ విజయవాడ హెడ్ ఆఫీస్ లో ప్లేస్మెంట్ ఆఫీసర్ ఉన్న నన్ను కడపకు బదిలీ పై మంగళవారం బాధ్యతలు స్వీకరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని సైనికులకు సంబంధించి సమస్యల పట్ల ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని వి భక్తవత్సల రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ సైనిక సంఘం ఉపాధ్యక్షులు ఎన్ పుల్లయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి వి గోవర్ధన్ రెడ్డి, ట్రెజరర్ కే ఓబులేసు, మాజీ సైనిక సంఘం నాయకులు పి శివశంకరరావు, జి రమేష్, ఎం బలరాం, లతోపాటు సైనిక వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగులో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

## ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

ఎర్రగుంట్ల (జమ్మలమడుగు)మేజర్‌న్యూస్: మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు జమ్మలమడుగు పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని సాయి రాం థియేటర్ దగ్గర ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో వైయస్సార్ జయంతి సందర్భంగా భారీ కేకును కట్ చేశారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ క్యాంప్ బెల్ హాస్పిటల్ నందు వైఎస్ఆర్సిపి నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమం



లో వైఎస్ఆర్ సీపీ నాయకులు గిరిధర్ రెడ్డి తో పాటు పట్టణంలోనే నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


# నేడు 9వ తేదీ బుధవారం దువ్వూరులో విద్యుత్ వినియోగదారుల సమస్యల మేళా

## విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్

దువ్వూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు మండలంలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలు స్వీకరించి , వీటిని నిబంధనల ప్రకారము త్వరితగతిన పరిష్కరించాలి అనే ఉద్దేశ్యంతో ఈనెల 9వ తేదీన, నేడు బుధవారం దువ్వూరు పట్టణములో విద్యుత్ మేళా ఏర్పాటు చేస్తున్నామని దువ్వూరు విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మైదుకూరు విద్యుత్ శాఖ డిఈ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యల మేళ నిర్వహిస్తున్నట్లు ఏఈ తెలిపారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకుని తమకు సంబంధించిన విద్యుత్ సమస్యలు అనగా బిల్లులలో వ్యత్యాసం, విరిగిపోయిన స్థంబాలు, వాలిపోయిన స్థంభాలు, లూజ్ లైన్లు, విద్యుత్ సరఫరాలో ఎక్కువగా అంతరాయం , గ్రామములో అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు, డబ్బులు చెల్లించినా పనులు పూర్తి చేయకపోవటం ఇలా తదితర సమస్యలు, ఒక తెల్ల పేపర్ మీద వివరంగా వ్రాసి, మీ పేరు, గ్రామము, సెల్ నంబరు నమోదు చేసి తీసుకుని రావలసినదిగా కోరడమైనది.


## నూతన భవన సముదాయ నిర్మాణానికి కృషి

**మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో చేపట్టిన నూతన భవన సముదాయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని వైసీపీ అధినేత వైయస్ జగన్ హామీ ఇచ్చారు. తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పురస్కరించుకుని పులివెందులకు విచ్చేసిన జగన్‌ను మంగళవారం బాకరాపురం వైసీపీ కార్యాలయంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాణ దశలో ఉన్న భవన నిర్మాణం పరిస్థితులను జగన్‌కు వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన వైయస్ జగన్ భవన నిర్మాణం పూర్తయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రాజు ఈ సందర్భంగా వెల్లడించారు. రాజు మాట్లాడుతూ చాలా కాలం నుంచి ప్రజాహితం కోసం స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో విశిష్ట సేవలు అందిస్తూ వస్తున్నామన్నారు. సంస్థ సేవలను మరింత విస్తృతం చేయడానికి అందరి సలహా మేరకు భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇందులో భాగంగా స్థలం వితరణంగా ఇచ్చారన్నారు. అలాగే బోరు, బోరు తో పాటు విద్యుత్ మోటారు. కరెంటు సౌకర్యము ఏర్పాటు చేశానని తెలిపారు. ప్రస్తుతము భవన నిర్మాణం పునాదుల వరకే పూర్తయిందని తెలిపారు. ఈ స్థితిలో మాజీ ముఖ్యమంత్రి జగన్, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డిలు భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## బాలమ్మ వృద్ధాశ్రమంలో వైయస్సార్ జయంతి వేడుకలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా కాశి నాయన మండలం ఆమగంపల్లి వద్ద ఉన్న బాలమ్మ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మానసిక వికలాంగులకు వైయస్సార్ సిపి నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి దాదాపు 100 మందికి బ్రెడ్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు తదితర సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగింది. ఆయన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినప్పుడు వందలాదిమంది ప్రజలు ఆయన మరణ వార్తను జీర్ణించుకోలేక చనిపోవడం జరిగింది. ఆయన ప్రజల మధ్య లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నేతగా గుర్తింపు పొందారు. బాలమ్మ సత్రం చాలా సంవత్సరాల నుండి ఎంతోమంది అనాథలకు సేవ చేస్తూ నిర్వహిస్తున్న సిస్టర్స్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు ప్రభాకర్ రెడ్డి రమణారెడ్డి ఓబయ్య వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాడదుర్తి, లేతపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** రైతులు తమ పండించే పంటలకు సమతుల్యముగా పోషకాలు అందేలా చూడాలని దాని ద్వారా అధిక దిగుబడి పొంది లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించడం జరిగింది. వరి పంటపై సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ పద్ధతులను వివరించడం జరిగింది. మట్టి పరీక్షల ఆధారంగా, సిఫారసు చేసిన ఎరువులను మాత్రమే రైతులు వాడాలని తెలియజేశారు . విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలని, ప్రతి రెండు మీటర్ల కి 30 సెంటీమీటర్ల చొప్పున కాలిబాటలు తీసుకోవాలని మరియు నారు కొసలు దంచి ప్రధాన పొలంలో నాటాలని దీని ద్వారా కాండం తొలిచూపురుగు గుడ్డు దశ నుండి నివారించవచ్చని కాలిబాటలు తీయడం వలన గాలి వెలుతురు బాగా మొక్కలకు అంది దోమపోటు నివారించవచ్చని తెలియజేశారు. ప్రతి మూడు పంటలకి జింక్ సల్ఫేట్ తప్పనిసరిగా వినియోగించాలి. జింకు జిప్సం కావలసిన రైతులు వారి పరిధిలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు వికాస్ కుమార్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి బహుకరించిన రిటైర్డ్ మాస్టారు




**కడప, మేజర్‌న్యూస్ :** ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు చామల వెంకట సుధాకర్ సతీమణి విహంగ్ అడ్వెంచర్స్ డైరెక్టర్ శ్యామల భువనేశ్వరి మరియు కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం మాధవరంలోని వెంకటేశ్వరపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు విద్యార్థులకు విద్యాసామాగ్రి మరియు పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ రిఫ్రిజిరేటర్ బహుకరించి ఎల్లవేళలా విద్యార్థులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పాఠశాల హెడ్మాస్టర్ మరియు సిబ్బంది ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సుధాకర్ దంపతులను శాలువాతో సన్మానించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం రిటైర్డ్ మాస్టారు సి.వి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ప్రతి ఒక్కరు ఉత్తీర్ణులై మంచి భవిష్యత్తును మలుచుకోవాలని అందుకు సంబంధించి ఎల్లవేళలా నా సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులను గౌరవిస్తూ ప్రతి దినం పాఠశాలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహంగ అడ్వెంచర్స్ డైరెక్టర్ చామల భువనేశ్వరి, కుమారుడు సూర్య తేజ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్, అడ్వకేట్ బొజ్జ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సవితను సన్మానించిన బ్రహ్మకుమారిలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప నగరానికి విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళిశాఖ మంత్రి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి ఎస్.సవిత ను బ్రహ్మ కుమారిలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వీలు చూసుకుని ఓం శాంతి నగర్ లోని బ్రహ్మకుమారీస్ సంస్థ సందర్శనకు రావాలని ఆహ్వానించారు. సంస్థ తరుపున కడప జిల్లా కో-ఆర్డినేటర్ రాజయోగిని బ్రహ్మకుమారి గీతా దీదీ, బ్రహ్మకుమారి ప్రదీప అక్కయ్య లు మంత్రివర్యులను శాలువతో గౌరవ పూర్వకంగా సత్కరించి, ఈశ్వరీయ జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి బ్రహ్మ కుమారి లు చేస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. సమాజంలో శాంతి నెలకొల్పేందుకు బ్రహ్మ కుమారి లు విశేష కృషి చేస్తున్నారని అభినందించారు.

## మహానేత స్మరణలో ప్రజానీకం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని మహానేత స్మరణలో ప్రజానీకం నిమగ్నమయ్యారు. దివంగత మహానేత డాక్టర్ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ మరియు మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డిల ఆధ్వర్యంలోని వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు మరియు శ్రేణుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక పాత బస్టాండ్ వద్ద గల వైఎస్ఆర్ సర్కిల్ నందు కేక్ కట్ చేసి మహానేతకు ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా యావత్ ప్రపంచానికి ప్రజల గుండె చప్పుడుగా కొనియాడ పడుతున్న వైయస్సార్ సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల వైకాపా శ్రేణులు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను వైఎస్ఆర్సీపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం వైఎస్ఆర్ 76వ జయంతి సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలి, వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు, రాయచోటి బైపాస్ రోడ్డులోని ఆయన విగ్రహాలకు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అలాగే అనాథ వృద్ధాశ్రమంలో అల్పాహారం, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. తమ మధ్య ఆ మహానేత లేనప్పటికి ఆయన అందించిన సంక్షేమ పాలన చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మునీర్, రవి శంకర్ గౌడ్, ప్రచార కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నిసార్ బాషా, నాయకులు రెడ్డయ్య, కటిక చంద్రశేఖర్, బిఎస్ షేక్షావలి, హబిబుల్లా, రాజ్ కుమార్, ఆర్ఎల్వీ ప్రసాద్ రెడ్డి, కసిరెడ్డి ఆది, భారతి, కురాకుల వెంకటేష్, చల్లా బాలాజీ, రాజగోపాల్ రెడ్డి, మునేష్, కమతం రాజా, శ్రావణ్, గణేష్, అంజీ, సునీల్, బండల షకూర్, బికారి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతి వేడుకలు



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల ఇప్పట్ల గ్రామ సమీపాన ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి పురస్కరించుకొని ఘనంగా వేడుకలను నిర్వహించారు. లింగాల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ అంబకపల్లి బాబు రెడ్డి ఆధ్వర్యంలో లీలావతి వృద్ధ ఆశ్రమం నందు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అలాగే అని హ్యాపీ బర్త్డే చెప్పారు. అనంతరం జోహార్ వైయస్ఆర్,జోహార్ వైయస్ఆర్,,జోహార్ వైయస్ఆర్, అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు, వైయస్సార్ నాయకులకు కార్యకర్తలకు పంచారు.మహా నాయకుని జన్మదిన సందర్భంగా ఆ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే లింగాల గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ కన్వీనర్ ఏ.మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి విగ్రహానికి మండల నాయకులు ,గ్రామ నాయకులు పూల మాలలు వేసి నాయకులకు కార్యకర్తలకు గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ అలవలపాటి,రమాదేవి , చంద్రశేఖర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సింగల్ బెండి శ్రీనివాసరెడ్డి, నాగేందర్ రెడ్డి, విద్యానంద రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి,లింగాల మండలంలో అన్ని గ్రామాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,లింగాల గ్రామ నాయకులు ,కార్యకర్తలు, తవైయస్సార్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## భాగవత సప్తాహం చివరి రోజున పండితులకు సన్మానం

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయంలో భాగవత సప్త హ పఠనం చివరి రోజు విజయ వంతంగా ముగిసింది. ప్రతి సంవత్సరం ఈ భాగవత సప్తాహం ఆ గ్రామంలో నిర్వహిస్తామని పండితులు అన్నారు. ఈ భాగవత సప్తాహం ప్రతి సంవత్సరం చదివించడం వల్ల ఆ గ్రామంలో వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండుతాయని ఆ గ్రామస్తుల నమ్మకం అని వారు అన్నారు. అలాగే గ్రామ ప్రజలు మహిళలు, అందరూ కలిసి మహిళలచే కలశం ఎత్తుకొని గుడి చుట్టూ తిరుగుతూ ఓం నమో భగవతే వాసుదేవాయ నమః అని గుడి చుట్టూ ప్రదర్శన చేశామన్నారు. అలాగే ఆ గ్రామంలోని బోర్ వెల్, జి శివశేఖర్ రెడ్డి భాగవత భక్తాదులకు ఆరు రోజులపాటు అన్నదాన కార్యక్రమం చివరి రోజున భాగవత పండితులకే కాకుండా గ్రామంలోని ప్రజలందరికీ అన్నదాన సౌకర్యం కల్పించాలని భాగవత పండితులు అన్నారు.

# రైతు బాంధవుడు రాజన్నకు నివాళి



**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్** మండల కేంద్రమైన పెండ్లిమర్రిలో మంగళ వారం మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మండల కన్వీనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహాల మధ్య ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మండల కన్వీనర్ గొందిపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారనే వ్యక్తులలో మొదటివాడు దివంగత నేత రాజ శేఖర్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఆ మహానేత ఆశయాలు కొనసాగాలంటే ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఈ రాష్ట్ర ప్రజలకు తప్పనిసరి అని చెప్పారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**కలసపాడు మేజర్ న్యూస్** కలసపాడులో మంగళవారం వైయస్సార్ జయంతి సందర్భంగా వైఎస్సార్ సర్కిల్లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి కేకును కత్తిరించి జయంతిని ఘనంగా నిర్వహించారు. జలయజ్ఞ ప్రదాత, పేదల పెన్నిధి మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్ఆర్సిపి నాయకులు కొనియాడారు ఈ సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ స్మృతికి ఘన నివాళి. అర్పించడం జరిగింది అదేవిధంగా పేదలకు మరియు కార్యకర్తలకు స్వీట్లు మరియు పండ్లు పంచడం జరిగిందీ ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్ఆర్ సీపీ నాయకులు మండల వైసీపీ నాయకుడు అంకన గురువి రెడ్డి , ఎంపీపీ నిర్మలనారాయణ , మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సగిలి సుదర్శన్, జిల్లా సెక్రెటరీ ఆక్టివిటీ చిత్త రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి, బద్వేల్ నియోజకవర్గం కమిటీ సభ్యులు అన్నారెడ్డి భాస్కర్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి, వైసీపీ నాయకులు షరీఫ్, రాంబాబు, మండల వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ గుడిమె అమర్ నాథ్, బిసి సెల్ అధ్యక్షులు సురేష్ బాబులి మరియు వైయస్సార్ అభిమానులు,కార్యకర్తలు వైయస్సార్సీపి కుటుంబ సభ్యులందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంధుల ఆశ్రమంలో వైయస్సార్ రాజ శేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల పట్టణం కచేరి రోడ్డు శ్రీ వీర అంధుల ఆశ్రమం యందు వైయస్సార్ రాజ శేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు వైయస్సార్ కుటు%శీ%భ అభి మని గౌరిగాల్ల పుల్లయ్య(( మల్లెల)) ఆద్వర్యం ఘనం గా నిర్వహించారు ప్రజల కోసం తుది శ్వాస వరకు నిరంతరం పని చేసిన ఆదర్శ నాయకుడు, మహ నేత, ఆరోగ్య శ్రీ ప్రదాత,అని తెలియ జేశాడు. ముందుగా కేకు కటింగ్ చెసి . అల్ప ఆహారం ఏర్పాటు అందజేయడం జరిగింది ఈ కార్య క్రమం లో జి. ఓబులయ్య, పి. రామ మోహన్,వై. రామ ఆంజనేయ లు. జి. పూర్ణ శేఖర్ఆశ్రమం నిర్వాహకులు వైయస్సార్ అభిమణులు , కార్య కర్తలు పాల్గొన్నారు

# ఘనంగా వైయస్సార్ 76 వ జయంతి వేడుకలు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.** తరాల మారిన తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెచప్పుడు దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. పోరుమామిళ్ల టౌన్ లో ఉన్న డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పుష్పాంజలులు ఘటించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం భాష, రాజశేఖర్, సర్పంచులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, కల్లూరి రమణారెడ్డి, తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి,జిల్లా నియోజకవర్గ అనుబంధ విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, రాజీవ్ భాషా, గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, జగదీష్ రెడ్డి,ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, పొదిలి మస్తాన్,ఎంపీటీసీలు ఇషాక్, ముర్తుజ, గురప్ప, చెనరాయుడు, పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్లు సుబ్బారావు, గురయ్యా, నాయబ్ రసూల్, శ్రీనివాసుల, బూత్ కన్వీనర్లు ఇలియాజ్, కృష్ణ, షరీఫ్, గోల్డ్ భాష, సుబ్రహ్మణ్యం, సూర్యప్రసాద్, ఓబయ్య, సెల్ పాయింట్ భాష, గౌసుల్ , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వై. యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**సింహాద్రిపురం మేజర్ న్యూస్** దివంగత నేత ముఖ్యమంత్రి వై. యస్. రాజశేఖర్ రెడ్డి 76 వ జన్మదినం సందర్భంగా సింహాద్రిపురం మండల కేంద్రంలో ఎక్స్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది బస్టాండ్ ఆవరణలో, వై యస్. ఆర్ మూమెరియల్ పార్క్ మరియు కుమ్మరాంపల్లి కాలనీ లలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై. యస్. రాజశేఖర్ రెడ్డి వారి విగ్రహాలకి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేసి హాస్పిటల్ నందు పండ్లు బ్రేడ్స్ పంచడం జరిగినది. అనంతరం బీసీ నాయకుడు బి సి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో బియ్యం పంపిణి చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో వై యస్ ఆర్ సి పి మండల ఇంచార్జి డి. శ్రీకాంత్ రెడ్డి, వెన్నపూస రాజగోపాల్ రెడ్డి, బి యన్ బ్రహ్మానంద రెడ్డి, కిషోర్ రెడ్డి, సోమేశ్వర రెడ్డి, హైట్ రవి, ప్రసాద్ రెడ్డి, బాబు రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కె. భాస్కర్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఋషి కేశవ రెడ్డి, కేశవ రెడ్డి, మధు రెడ్డి, చెన్న కేశవ రెడ్డి, కృష్ణా రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శివ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేష్, సుబ్బారెడ్డి, ఎంపిటిసి లు మూళ్ళ జాఫర్, మనోహర్ రెడ్డి, రాజబాబు, కో ఆప్షన్ నజీర్, సర్పంచ్ లు -పి. రామమోహన్, ద్వారకనాథ రెడ్డి, రావులకోను మహేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి, గూడూరు మహేశ్వర రెడ్డి, సిలార్ భాష, మైనారిటీ నాయకులు షబ్బీర్, హాజ్ వల్లి, గౌస్, మూళ్ళ బిలాల్, గౌస్, యస్ సి నాయకులు గంగాధర్, ప్రసాద్, శివ మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ఆర్టీపీపీ లో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ ధర్మం పవర్ ప్రాజెక్ట్ లోని పౌంట్ న్ వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను వైయస్సార్ విద్యుత్ ఉద్యోగ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏ సందర్భంగా ఆ యూనియన్ నాయకులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిపిపి దినదిన అభివృద్ధికి వైయస్సార్ చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఆర్టీపీపీకి నీటీ గండం ఏర్పడినప్పుడు బ్రహ్మ సాగర్ నుంచి ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నీటిని అందించిన ఘనత వైఎస్ఆర్ దక్కుతుందని అన్నారు. అంతేకాక ఆర్టిపిపీ లోని 5 యూనిట్, 6వ యూనిట్ 600 మెగా మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి కి అభివృద్ధి చెందిందంటే వైయస్సార్ కృషి చాలా ఉందని అన్నారు. అనంతరం వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉద్యోగులు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్

## వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మండల ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల వైకాపా కన్వీనర్ శంకర్ రెడ్డి, ఎంపీపీ జయ చంద్రారెడ్డి లు పేర్కొన్నారు. దివంగత నేత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి 76 వ జన్మదినం వేడుకలను దూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మండల ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి ల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన దువ్వూరులోని సెంటర్ నందు గల వైఎస్ఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండలంలో వివిధ గ్రామాలలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై. యస్. రాజశేఖర్ రెడ్డి వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా వైయస్సార్ అభిమానులు నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్ అని తెలిపారు. తెలుగు జాతి ఉన్నంతకాలం చరిత్రలో వైఎస్ నిలిచిపోతారని కొనియాడారు. దేశ చరిత్రలోనే సంక్షేమ విప్లవం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి వైఎస్ఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘన లక్ష్మీనారాయణ రెడ్డి, పెంచికలపాటి రమణయ్య నాయుడు, ఓబుల కొండారెడ్డి, జెర్రీ హరికృష్ణ యాదవ్, రాజుపాలెం మహబూబ్ షరీఫ్,చెన్నరాయుడు,మారెళ్ళ రాజశేఖర్ రెడ్డి , ముడుమాల శివశంకర్ రెడ్డి , పద్మనాభ రెడ్డి, తుమ్మల చిన్న , వహాబ్ , అమిర్ భాష , సాంబశివారెడ్డి ,మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# 26 మందికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



**ఎర్రగుంట్ల (జమ్మలమడుగు) మేజర్ న్యూస్:** జమ్మలమడుగు నియోజక వర్గానికి చెందిన 26 మందికి రూ.13,71,392 లక్షల విలువైన సీఎం సహాయని చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగు మండలం లోని దేవగుడి గ్రామం లోని ఆయన నివాస గృహం నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో ఆపరేషన్ కోసం సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు అర్హులైన వారందరికీ అందించ డానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలియజేశారు. అసెంబ్లీ కన్వీనర్, మండల అధ్యక్షులు, ఇంచార్జ్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల అభ్యున్నతే వైజిఆర్ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం

## చైర్మన్ ఎర్రనాగు శ్రీధర్ రెడ్డి



**సింహాద్రిపురం మేజర్ న్యూస్** పేద విద్యార్థుల అభ్యున్నతే వై జి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ఆ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నంద్యాలం పల్లె గ్రామవాసి ఎర్ర నాగు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సింహాద్రిపురం లో ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం జరిగింది అన్నారు. ఏడాది నుంచి నియోజకవర్గ పరిధిలోని సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, వేంపల్లి, చక్రాయిపేట ,పులివెందుల టౌన్, పులివెందుల రూరల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ప్రణాళిక రూపొందించడం అన్నారు. కేవలం సింహాద్రిపురం మండలానికి పరిమితం కాకుండా నియోజవర్గ వ్యాప్తంగా వై జి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలు మరింత విస్తరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పేద విద్యార్థులకు తమ ట్రస్టు ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉన్నత విద్యను పూర్తి చేసి ఉపాధి అవకాశాలు లేని విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది 22 మంది నిరుద్యోగులకు తమ ట్రస్టు ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. భవిష్యత్తులో మరింత మందికి ఉపాధి కల్పించాలన్నదే తమ ట్రస్టు లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# చెన్నూరులో ఘనంగా వైఎస్అర్ జయంతి



**చెన్నూరు మేజర్ న్యూస్:** పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుని చిరస్థాయిగా నిలిచిన నాయకుడు దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైసీపీ నాయకులు అన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి పురస్కరించుకుని చెన్నూరులో వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు వైఎస్అర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్అర్ ప్రజలకు చేసిన సేవల వల్ల ఆయన మరణించిన కూడా ప్రజల మనసులలో నిలిచిపోయారన్నారు.ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో సంక్షేమ సారధిగా అభివృద్ధి ప్రధాతగా రాష్ట్రంలోనే కాదు దేశంలో ఆయనకంటు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నార న్నారు.పేద బడుగు బలహీన వర్గాల,రైతు, మహిళా పక్షపాతి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారన్నారు.పేదల కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి,ఎంపీపి చీర్ల సురేష్ యాదవ్,ఉపాధ్యక్షులు అర్ఎస్అర్ చిన్నా,వైసీపీ నాయకులు దుంప నాగిరెడ్డి, సొంట్టం నారాయణ రెడ్డి,తుంగ చంద్రా యాదవ్,పాత గుంట కార్తీక్ రెడ్డి,రవీంద్రరెడ్డి,నిరంజన్ రెడ్డి,దేవగుడి భాస్కర్ రెడ్డి,అల్లీ శ్రీరాముర్తి,వారిష్ తదితరులు పాల్గొన్నారు.

# వృధ్ధులకు, అనాధలకు సేవ చేయడం పుణ్యం

## ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి

## అనాధ వృద్ధులకు అన్నదానం



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రార్ధించే పెదాలకంటే సేవ చేసే చేతులు మిన్న అని మధర్ థెరిస్సా నిరుపించారని, అందులో వృధ్ధులకు, అనాధలకు సేవ చేయడం మరింత పుణ్య కార్యక్రమమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం మునీంద్ర కుమార్ రెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా స్థానిక అమ్మ అనాధ వృద్దాశ్రమంలో వృధ్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక ఏళ్లుగా అమ్మ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య అనాధలకు సేవ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మునీంద్ర కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు రామమునిరెడ్టి, సుశీలమ్మ, కృష్ణమ్మ, మునికుమారి, చిన్నదస్తగిరి రెడ్డి, గంగాధర్ రెడ్డి, రాములమ్మ, కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, నాగరాజు, బాషా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పరిసరాలను ప్రసిద్ధంగా ఉంచాలి

## డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ హేమలత



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ఆశా కార్యకర్తలు మీ పరిసర గ్రామాలలోని ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ హేమలత లు పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే సమావేశం నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి , డాక్టర్ హేమ లత మెడికల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ గ ఆశా డే మీటింగ్‌లో డయేరియా ప్రివెన్షన్ గురించి మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వైద్యం గురించి అవగాహన తెలియజేశారు, అలాగె పరిసరాలు పరిశుభ్రత, గురించి అవగాహన కార్యక్రమము తెలియజేయడం జరిగింది. అలాగె ఏఎన్ సి, పి ఎన్ సి మరియు ఆల్ ఇండికేటర్స్ గురించి రివ్యూ చేయడం జరిగినది, అతిసారా వ్యాధుల గురించి జాగ్రత్తలు, గురించి డాక్టర్ వికసిత తెలియజేశారు. రాజగోపాల్ ఆరోగ్య విస్తరణ అధికారి ఈ కార్యక్రమంలో సీజన్ వ్యాధుల్లో భాగంగా మలేరియా దోమ గురించి, ఈడీస్, కులెక్స్ ఆడదోమ కుట్టుడం వల్ల వస్తుంది , నివారణ పద్ధతులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి ప్రతి శుక్రవారం ఫ్రైడే పాటించాలి అలాగే మురికి గుంటల్లో అబేట్ ద్రావకాన్ని చల్లాలి, దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించిఎన్ సి డి 3.0 క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు గురించి లేప్రసి , సీజనల్ వ్యాధుల భాగంగా నీళ్ళ వ్యాధుల, గాలి ద్వారా, కిటకముల ద్వారా వచ్చే వ్యాధుల గురించి వారికి అవగాహన కల్పించడమైనది . స్త్రీ లలో సెంట్ బాలికల గురించి మాట్లాడుతూ, రుతుక్రమము లో , పరిశుభ్రత మరియు లైంగిక విద్యగురించి తెలియజేయడం జరిగింది, కార్యక్రమంలో శాంతకుమారి సువర్ణ, ఏఎన్ఎంలు , సిహెచ్ ఓలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు



**దువ్వూరు,మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలంలో పలు గ్రామాలలో కొలువు దీరిన పీర్లు.ప్రతి ఏటా గ్రామాలలో మొహరం పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న సింగన పల్లెలో పీర్లను ప్రత్యేక అలంకరణలో పీర్ల చావడీ లల్లో కోలువు తీరిన పీర్లను అంగరంగ వైభ వంగా ఊరేగించుకుంటూ తోట్టికి తీసుకెళ్లారు . ముగింపురోజు హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా గ్రామాలలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పీర్ల ఊరేగింపులలో పాల్గొని భక్తిని చాటు కున్నారు. పీర్ల చావడీ నుండి పీర్ల ఊరేగింపు అనంతరం చిన్న సింగన పల్లె తొట్టి బావి దగ్గరబోరు బావుల దగ్గర,శుభ్రపరిచి మళ్లీ ప్రత్యేక పెట్టెలో ఉంచుతారు .పెద్ద పీరయ్య, లాలు స్వామి, బాబా ఫక్రుద్దీన్ స్వామి, చిన్న పీరయ్య, బాదుల్లా పీర్లును భక్తులు భక్తిశ్రద్ధలతో కొలిచారు. పీర్ల ఊరేగింపులో చిన్న సింగన పల్లె చుట్టుపక్కల గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పీర్ల స్వామిని దర్శించుకున్నారు

# హెల్త్ చెకప్ కార్యక్రమం



**సింహాద్రిపురం మేజర్ న్యూస్** కడప జిల్లా పరిధిలోని పులివెందుల డివిజన్ ఏరియాలో కల కోరుగుంట పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ స్రవంతి డాక్టర్. ప్ర తూషా ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారిణి శ్రీమతి ఆర్. ప్రసన్నలత రా ష్ట్రీయ బాల స్వస్థయ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోరుకుంటపల్లి జడ్పీహై స్కూల్ నందు విద్యార్థులకు హెల్త్ చెకప్ బి యమ్ ఐ ప్రకారం నిర్వహించడమైనది. ఈ హెల్త్ చెకప్ నందు ఎత్తు,బరువు, చాతి కొలతలు, రక్తపరీక్ష నందు హిమోగ్లోబిన్ శాతం పరీక్షించడం జరిగింది. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత , చేతుల పరిశుభ్ర త పై అవగాహన కలిపించడమైనది. వీటిని పాటిస్తే అంటువ్యాధులు రాకుండా తప్పించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వై జర్ కా దర్ బా షా హెడ్ మాస్టర్ లక్ష్మి రమణమ్మ టీచర్లు ఆరోగ్య కార్యకర్త సుభాషిని, ఆశ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంటల బీమా రైతుకు ధీమా

## మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి




**పులివెందుల మేజర్ న్యూస్** మండల వ్యవసాయ అధికారి చిన్న రంగాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం పి ఎమ్ ఎఫ్ బి వై గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పంటల బీమా రైతులకు ధీమా అని తెలిపారు.ఈ ఖరీఫ్ సీజన్ లో పంటల భీమా కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలు ను ప్రకటించింది అని తెలిపారు. 2025 ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకొనుటకు అనుమతి(నోటిఫైడ్) పొందిన పంటలకు పంటల బీమా ప్రీమియం చెల్లించాలని రైతులను కోరారు. ఈ సీజన్ లో రైతులే ప్రీమియం అమౌంట్ ను మీ సేవ కేంద్రం లో కాని, గ్రామ సచివాలయం లో కానీ కట్టాలన్నారు. పంటల బీమా ను రెండు కేటగిరీలుగా విభజించారు అని తెలిపారు 1. దిగుబడి ఆధారిత బీమా పథకం పి ఎమ్ ఎఫ్ బి వై 2. వాతావరణ ఆధారిత బీమా పథకము ఆర్ డబ్ల్యూ డి సి ఐ ఎస్ దిగుబడి ఆధారిత బీమా పథకం కింద కేటాయించిన పంటలు వరి,, జొన్న,, కంది, మినుము, , పసుపు, ఉల్లి పంటలకు జులై 31 తేదీ లోపల పంటల బీమా ప్రీమియం డబ్బులు కట్టాలన్నారు. వరికి ఎకరానికి రూ 84, జొన్నకు రూ38, కందికి రూ36, మినుముకు రూ 38, ఉల్లికి రూ90, పసుపు కు రూ 180 ప్రీమియం అమౌంటును రైతులు ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మీద బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వాతావరణ ఆధారిత భీమా పథకం కింద కేటాయించిన పంటలు వేరుశనగ, పత్తి, అరటి, టమోటా, చీని,నిమ్మ పంటలకు కూడా జూలై 31 వ తేదీ లోపల పంటల బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వేరుశనగకు ఎకరానికి 560 రూ, ప్రత్తికి ఎకరానికి 2000 రూ, అరటి కి ఎకరానికి 3025 రూ, చీని,నిమ్మకు ఎకరానికి 2750 రూ లను రైతులు ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరుమీద బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతుల ఇన్సూరెన్స్ ప్రీమియం అమౌంటును సంబంధిత బ్యాంకు లే ఇన్సూరెన్స్ కంపెనీకి జమ చేస్తారని తెలిపారు. బ్యాంకుల్లో రుణాలు పొందని నాన్ లోని రైతులు ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి వారిచే పంట ధ్రువీకరణ పత్రం తీసుకొని భూమి పాసుబుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంకు పాసుబుక్ ని తీసుకొని మీసేవ కేంద్రం లో సమర్పించి పంటల బీమా ప్రీమియం అమౌంట్ ను పే చేయాలన్నారు. రైతులు సాగు చేసిన పంటలకే పంటల బీమా ప్రీమియం చెల్లించి పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కూడా చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఫసల్ బీమా పథకం పంట నమోదు తో లింకు చేయబడినది. పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కాకపోతే ఫసల్ బీమా పథకం వర్తించదు అని రైతులు గమనించాలి అని తెలిపారు. అనంతరం గ్రామములో కంది పంట సాగు చేసే రైతులకు ఉచితంగా కంది మినీ కిట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కందుల మినీ కిట్లు కావలసిన రైతులు రైతు సేవా సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# పీ.వెంకటాపురంలో సుపరిపాలన తొలి అడుగు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం ఎర్రగుంట్ల మండలం పీవెంకటాపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం సుపరి పాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని 251వ బూత్ లో ఇంటింటికి తిరిగినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ప్రభుత్వంలో సంవత్సర కాలంలో సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం గ్రామ మండల పరిషత్ పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండలం ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి , ఎర్రగుంట్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి , ఆ గ్రామ నాయకులు బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రామకృష్ణారెడ్డి, గోపాల్ యాదవ్, నాగిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి, నాగేంద్ర, వీరారెడ్డి, రమణారెడ్డి,నాగరాజు, మల్లారెడ్డి, సత్యనారాయణ యాదవ్, నాగరాజు,క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్, కోన్వీనర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో తల్లి కూతురుకు తప్పిన ప్రమాదం

## సకాలంలో స్పందించిన ఆర్పిఎఫ్ సిబ్బంది

## 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్లో ఓ తల్లి కూతురు ఇద్దరికీ పెను ప్రమాదం తప్పింది. రైల్వే స్టేషన్లో ఒక రైలు ఎక్కబోయి మరో రైలు ఎక్కారు, తర్వాత ఆ తల్లి కూతురు తెలుసుకొని కిందికి దూకిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన తల్లి మహాలక్ష్మి, కుమార్తె శ్రీదేవి లు ధర్మవరం పోవడానికి ఎర్రగుంట రైల్వే స్టేషన్ కు వచ్చారు. ఆ సమయంలో రైలు పోతుందని భావించి మరో రైలు ఎక్కారు. వెంటనే ఈ రైలు ధర్మవరం పోదు అని తెలుసుకొని క్రిందకు దూకపోయారు. అప్పటికే రైలు వేగం అందుకుంది. తల్లి కూతురు రైల్వే ప్లాట్ఫారం పైకి దూకేశారు. వారికి స్వల్ప గాయాలయ్యాయి వెంటనే అక్కడే ఉన్న ఆర్పిఎఫ్ ఏఎస్ఐ సలాం, హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాయుడు వారి వద్దకు వెళ్లి వారి యొక్క పరిస్థితిని తెలుసుకొని వెయిటింగ్ హాల్లో సేవలందించారు. అనంతరం 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటన చూసిన అక్కడి ప్రయాణికులు ఆర్పిఎఫ్ ఏఎస్ఐ సలాం, కానిస్టేబుల్స్ సుబ్బరాయుడులను అభినందించారు.

# ఆరోగ్యశ్రీ ప్రధాత డా. వైయస్ఆర్

## వైయస్సార్సీపి అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త విశ్వనాధ రెడ్డి స్వగృహంలో మంగళవారం డా" వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మొదట వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలలో తనదైన శైలిలో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడని కొనియాడారు. రాజకీయాలలో ఆయన ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన గొప్ప నాయకుడు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రానికి అభివృద్ధి- - సంక్షేమం అనేవి రెండు కళ్ళలాంటివి అని, వాటిని దృష్టిలో పెట్టుకొని సమపాలల్లో పరిపాలన చేసిన ఘనత వైయస్సార్ కే దక్కుతుందని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కొరకు ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం చేసి రైతులలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజల కొరకు ఆరోగ్యశ్రీ ని ఏర్పాటు చేసి కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యాన్ని అందించిన మహోన్నత వ్యక్తి వైయస్సార్ అని తెలియజేశారు. పేద విద్యార్థుల అభ్యున్నతి కొరకు, పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కార్పొరేట్ కళాశాలలో ఉచితంగా విద్య అందించాలనె ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఆయన ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రజల వద్దకు వైద్య సేవలు అందించాలని 104 ఆయన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్వాక్రా గ్రూపులలో మహిళలు తనంతట తానే ఎదగాలనె ఉద్దేశంతో 25 పై" వడ్డీకే రుణాలు అందించిన ఆ మహోన్నత వ్యక్తి అని తెలిపారు. అవ్వ తాతల ముఖాల్లో చిరునవ్వు చూడాలని వారి పెన్షన్లను పెంచి వారిలో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఇలా పేద ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు వైయస్సార్ అని తెలిపారు. అదే బాటలో తండ్రికి తగ్గ తనయుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయాలలో పేద ప్రజల కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని ఆయన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండ్ల మొక్కలు నాటిన టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి



**బ్రహ్మంగారిమఠం మేజర్** న్యూస్ మండల పరిధిలోని రేకులకుంట పంచాయతీ వాంపల్లి చెరువు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంగళవారం మాజీ ఎంపీపీ సుబ్బారావు, టిడిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి పండ్ల మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో హరికృష్ణ,టెక్నికల్ అసిస్టెంట్ రేణుక, పూజ శివయ్య యాదవ్, మాజీ ఉపాధ్యక్షుడు భూతప్ప నాయుడు, మేకల సుధాకర్, నాగయ్య యాదవ్, గంగరాజు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు యుటిఎఫ్ మద్దతు

**చెన్నూరు మేజర్ న్యూస్:** దేశవ్యాపితంగా ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెకు యూటీఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజా పిలుపునిచ్చారు.యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు 9న జరిగే దేశవ్యాప్త సార్వత్ర సమ్మె సందర్భంగా జరిగే ర్యాలీ నిరసన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్మికుల పని గంటలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.దేశంలో అధిక ధరలను తగ్గించాలని అలాగే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక పోరాటాల ఫలితంగా ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్న చరిత్ర కార్మిక సంఘాలకు ఉందన్నారు. అలాంటి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచటాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 9న జరుగుతున్న ర్యాలీలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొని కార్మికులకు సంఘీభావం మద్దతు తెలియజేస్తామని తెలిపారు.

# చాపాడు విద్యుత్ ఏఈ చేతిలో మోసపోయిన రైతులకు వెంటనే న్యాయం చేయండి

## ఏపీసిసి వైయస్ షర్మిలారెడ్డి



**చాపాడు మేజర్ న్యూస్ :** గత నెల 16వ తేదీన చాపాడు సబ్ -స్టేషన్ లో విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ చేతిలో మోసపోయిన రైతులందరూ సుమారు 70 మంది లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని మంగళవారం కడప జిల్లా పర్యటనలో ఉన్న వై ఎస్ షర్మిల రెడ్డిని మైదుకూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చాపాటి రామ సుధాకర్ రెడ్డి కలిసి రైతులకు జరిగిన అన్యాయాన్ని తెలియచేయడం జరిగింది. వెంటనే స్పందించిన షర్మిలా రెడ్డి సంబంధిత సూపరింటెం డెంగ్ ఇంజనీర్, ఏపీఎస్పీడీసీఎల్, కడపకు ఫోన్ చేసి ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా వారికి విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు సర్వీస్ కనెక్షన్లు , కాసరాలు మొదలగునవి వెంటనే అందించాలని ఎస్ ఈ ని గట్టిగా కోరారు. లిఖితపూర్వకంగా రైతులు తామ చెల్లించిన మొత్తాలను డిపార్ట్మెంట్ దృష్టికి తెచ్చారు కనుక ఆయా రైతులు చెల్లించిన మొత్తాలను తిరిగి ఈ స్కామ్ లో పాత్రధారులైన వారి నుండి రికవరీ చేసి డిపార్ట్మెంట్ కు జమ చేయాలని దీని బాధ్యత పూర్తిగా ఏపీఎస్పీడీసీఎల్ తీసుకోవాలని కోరారు. కానీ అంతవరకు ఏ రైతు ఇబ్బంది పడకుండా వెంటనే వారు కోరిన విధంగా వారు చెల్లించిన మొత్తాల ప్రకారం ట్రాన్స్ఫార్మర్లు, ఎలక్ట్రికల్ పోల్స్, వైర్లు సర్వీస్ కనెక్షన్లు మొదలగునవి వెంటనే మంజూరు చేయాలని ఎస్ ఈ ని కోరడం జరిగింది,

# మొక్కలను నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**ఖాజీపేట మేజర్ న్యూస్** ఖాజీపేట మండల పరిధిలోని పత్తూరు గ్రామ పంచాయతీ కి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు మంజూరైన పండ్లతోటల మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ హాజరయి మొక్కలు నాటారు. ఈ సందర్భం గా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ అడుగుకొక చెట్టు అభివృద్ధికి అది ఒక మెట్టు అనీ ఆహారం ఆరోగ్యం ఆనందం వీటన్నిటికీ చెట్లే కారణమనీ మొక్కలు నాటి అందరూ పర్యావరణాన్ని రక్షించుకోవాలని, చెట్ల పెంపకం అనేది పర్యావరణానికి మానవ జాతికి చాలా అవసరమని చెట్లు లేనిదే జీవితం లేదని చక్కగా పెరిగే చెట్లు మన జీవితాలకు ఆయువు పట్లు అనీ కనుక మనం ప్రతి ఒక్కరం మన జీవితంలో కనీసం ఒక్క చెట్టునైన నాటాలి అని పిలుపునిచ్చారు. స్వచ్ఛ మైన గాలిని అందించే చెట్లను పెంచడం, పోషించడం, ఉన్న చెట్లను కాపాడుకోవడం మన బాధ్యత అనీ తద్వారా పర్యావరణాన్ని కాపాడుకొని మనము ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. ఖాజీపేట ఎంపిడిఓ దివిజ సంపతి మాట్లాడుతూ చెట్ల పెంపకం అనేది ఒక గొప్ప కార్యక్రమం అని దీని ద్వారా మనం పర్యావరణాన్ని కాపాడు కోవడంతోపాటు మన భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతా వరణాన్ని అందించవచ్చని కాబట్టి చెట్లను నాటడం వాటిని సంరక్షిం చడం మనందరి బాధ్యతగా భావించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దివిజా సంపతి, ఏపీడీ సుబ్బా రెడ్డి, ఉపాధి హామీ పథక ఏపీఓ చంద్రశేఖర్ మరియు సిబ్బంది, తెదేపా మండల అధ్యక్షులు టిపిరిడి లక్ష్మిరెడ్డి కాజీపేట త్రీఎంపీటీసీ దుగ్గిరెడ్డి చంద్రభాస్కర్ రెడ్డి, ఐటీడీపీ అధ్యక్షులుతుట్టే రాముయాదవ్, పత్తూరు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోట్లగిత్త సినిమా సందేశాత్మక చిత్రం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** త్వరలో విడుదల కానున్న పోట్లగిత్త సినిమా మంచి సందేశాత్మక చిత్రమని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమ మాజీ ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం పోట్లగిత్త సినిమా బృందంతో కలిసి ప్రివ్యూ షో తిలకించారు. అడవుల వల్ల కలిగే ప్రయోజ నాలు, చెట్లను నరకడం వల్ల కలిగే అనర్థాలను, ప్రత్యేకించి ఎర్రచందనం చెట్లను నరకడం ద్వారా వచ్చే దుష్ప్రభావాలను ప్రభావంతంగా దర్శకుడు చూపినట్లు తులసిరెడ్డి వెల్లడించారు. ఈ చిత్రంలో డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి హీరో తండ్రిగా, పాఠశాల హెడ్ మాస్టర్ గా నటించారు. విలన్ పాత్రలో వీరప్పన్ గా సింగం మహేష్ అద్భుతంగా నటించారు. ఈ సినిమా నిర్మాత గంగారపు మాధవ్ రెడ్డి, దర్శకుడు వెంకట్, హీరో మానస్, హీరోయిన్లు కీర్తన, ప్రియాంక, ఎంపి పాత్రలో కొత్తపు శ్రీనివాసరెడ్డి, అతిధి పాత్రలో విజయ్, నాగార్జున నటించారు. ప్రతి ఒక్కరూ తప్పక చూడాల్సిన సినిమా అని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నీటి సమస్యను పరిష్కరించాలని నిరసన



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో సనానగర్‌లో నీటి సమస్య ఉందని దాన్ని వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆ కాలనీ మహిళలందరూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సనానగర్ లో రోడ్డు పనులు నిమిత్తం గుంతలు తీశారన్నారు. ఈ గుంతలు తీయడం వలన తాగునీటి పైపులైను దెబ్బతిని ఉందని వారు తెలిపారు. గుంతలు తీసి ఏడు నెలలు కావస్తున్న ఇంతవరకు మరమత్తు చేపట్టలేదని తాగు పైపు లైను రిపేర్ చేయలేదని వారు వాపోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కాలనీలో నేటి సమస్య తీవ్రంగా ఉందని వారు వాపోయారు. నేటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాలు అందించిన ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నీటి సమస్యను పరిష్కరించి పరిష్కరించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సనా నగర్ లోని మహిళలు తెలియజేశారు.

# వైయస్సార్ కి ఘన నివాళులు అర్పించిన దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి




**ఖాజీపేట మేజర్ న్యూస్** దివంగత నేత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఖాజీపేట మండలంలో వైకాపా నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రం అయిన ఖాజీపేట కూడలి లో ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి వై ఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే నేత వైఎస్సార్ అనీ. నిత్యం ప్రజాశ్రేయస్సుకోసం తపించిన వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. రైతులు ఆయన్ని అపర భగీరథునిగా భావిస్తారని , అనేక ఆనకట్టలు , జలాశయాల నిర్మాణాలు గావించి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలచిన రైతుబాంధవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి అని కొనియాడారు.కార్యక్రమంలో దుగ్గిరెడ్డి గంగాధర రెడ్డి , ఆంజనేయ కొట్టాలు సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి , ఖాజీపేట 1 ఎంపీటీసీ జంగిటి శివప్రసాద్ , కొత్తపేట గోపాల్ రెడ్డి, నాయకులు మైదుకూరు సుబ్బారెడ్డి, భూమాయపల్లి ఎంపీటీసీ బాబు రెడ్డి , మిడుతూరు సర్పంచ్ తప్పెట చంద్ర , మండల కో ఆప్షన్ మెంబర్ మున్వర్ హుస్సేన్ , నాయకులు హాఫీజుల్లా , మాజీ డీలర్లు పెద్ది సుబ్బారెడ్డి , నందిపాడు సుబ్బరెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి, సిద్ధాంతిపురం వైకాపా నాయకులు కుడుముల సునీల్ కుమార్ రెడ్డి , తవ్వారిపల్లె సర్పంచ్ అమరేశ్వర్ రెడ్డి , మధు రెడ్డి , అగ్రహారం శ్రీనివాసుల రెడ్డి , గాలిమిషన్ దస్తగిరి , వార్డ్ మెంబర్లు గుజ్జల మురళి, చంద్రశేఖర్ రెడ్డి , సుంకేసుల వైకాపా నాయకులు గజ్జల కేశవ రెడ్డి , దుగ్గిరెడ్డి బసన్నగారి వెంకటసుబ్బారెడ్డి , చెర్లోపల్లి రమణ , రహ్మతా?న్ పల్లి లక్ష్మి రెడ్డి , ఓబులేసు మరియు పెద్ద ఎత్తున వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూరగాయలతో అమ్మవారి అలంకరణ

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** అమ్మవారిని ఆషాడ మాసం సందర్భంగా మండల కేంద్రమైన దువ్వూరులోని అమ్మవారి శాలలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవిని కూరగాయలతో (శాకాంబరి) అలంకరించారు. శాకంబరి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిని అలంకరించారు. వివిధ రకాల కూరగాయల తో, పండ్లతో అమ్మవారిని ప్రత్యేకంగా అలం కరించినారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించినట్లు ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు తెలిపారు

# పంచాయతీ పురోగతి సూచిక పై శిక్షణా కార్యక్రమం

ఎంపిడిఓ మహబూబ్ బీ



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ పురోగతి సూచిక పై శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో మహబూబ్ బీ ఆద్వర్యంలో నిర్వహించడమైనది. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ, డిప్యూటీ ఎంపీడీవో మురళి మోహన్, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మహబూబ్ బీ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు ఏ,ఎన్,ఎం,లు డిజిటల్ సహాయకులకు గ్రామపంచాయతీ పరిధిలోని సిబ్బంది హాజరవడం జరిగింది. పంచాయతీ పురోగతిపై చేయవలసిన సర్వేకు సంబంధించి సరైన సమాచారాన్ని సేకరించి ఈనెల 15వ తేదీ లోపల అన్ని డిపార్ట్మెంట్ల వారు సంబంధిత గ్రామపంచాయతీ లాగిన్ నందు అప్లోడ్ చేయవలసిందిగా శిక్షణ కార్యక్రమంలో తెలుపడమైనది. కరెక్టుగా సమాచారాన్ని సర్వేల యందు సేకరించి పంచాయతీ పురోగతి సూచిక నందు పొందుపరిచి సకాలంలో సరైన సమయానికి పూర్తి చేయవలసిందిగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చిన పనిని తూచా తప్పకుండా బాధ్యత గా పనిలో తమ సామర్థ్యాన్ని నిలుపు కోవాలని తెలియచేయడమైనది. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధి కారి, డాక్టర్ శైలజ ఆర్.డబ్ల్యూ,ఎస్, ఏఈ రాము మండల విద్యాశాఖ మస్తాన్ వల్లి, ఉపాధి హామీ ఎపిఓ శివశంకర్ రెడ్డి, అంగన్వాడి సూపర్ వైజర్ హరిప్రియ, అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## పిర్లకు సానికెలు తీసుకెళ్లిన రామాయ పల్లె గ్రామస్తులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలోని రామాయపల్లె గ్రామంలో గత 40 సంవత్సరాల నుండి పిడుగు వారి పూర్వీకుల ఆచా రం ప్రకారం గ్రామ ప్రజల సహకారంతో పీర్ల పండుగ సందర్భంగా పట్టణంలో ని ఉద్ది కట్ట వీధిలో వెలసిన మౌలాలి, పెద్ద పీరయ్య స్వాములవారికి సానికెలు, గంధము, ఎద్దుల బండి మొద్దులతో, మంగళ వాయిద్యాలతో డప్పుల కర్ర సాము లు, పిల్లల కోలాటం, డీజే బాక్సులతో వైభవంగా నిర్వహించారు. అలాగే పిల్లల కు ఆరోగ్యం బాగుండాలని, పెద్దలకు, పంటలు బాగా పండాలని, కుటుం బంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరిస్థితి బాగుండాలని , ప్రతి సంవత్సరం ఈ విధంగా రామాయపల్లి గ్రామంలోని ప్రజలు స్వామివారికి గంధం తీసుకువెళ్లడం ఆనవాయితీగా మారింది. అనంతరం రేపు ఉదయం గ్రామంలో చిన్న పెద్దలకు అందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేసామన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్ర మంలో పాల్గొని విజయవంతంచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడుగు మస్తాన్, బొగ్గారపు రమణయ్య, పిడుగు పేరయ్య, పిడుగు నారాయణ, గుర్రాల చిన్న నారాయణ, పిడుగు గాంధీ, బొగ్గవరపు మస్తాన్, పిడుగు సిద్దయ్య, పిడుగు పెద్ద పేరయ్య, పిడుగు శ్రీధర్, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహా ధర్నాను జయప్రదం చేయాలని పిడియస్‌యు ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరణ



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యల పరిష్కరించాలని జూలై 10వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ నందు జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,పిడియస్ యు జిల్లా అధ్యక్షుడు ఎన్. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం యోగివేమన విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద గోడ పత్రికలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయింది విద్యారంగ సమస్యలు అపరిష్కృతంగానే మిగిలి ఉన్నాయి. రాష్ట్రంలో పాఠశాల విలీన ప్రక్రియ వలన వేలాది పాఠశాలలో మూతపడుతున్నాయి రాష్ట్రవ్యాప్తంగా 6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. జీవో నెంబర్ 77వలన పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులు పీజీ విద్యకు దూరమవుతున్నారు. మెడికల్ కళాశాలలో ప్రైవేట్ పరం చేస్తా ఉన్నారు, మెడికల్ కళాశాల భూములు కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్నారు. మెడికల్ విద్య ప్రైవేటీకరణ చేసే జీవో నెంబర్ 108,109 రద్దు చేయాలి, సంక్షేమ హాస్టల్ లు సంక్షోభంలో ఉన్నాయి. నిత్యవసర వస్తువు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గత ఏడాది కాలంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్తవ్యస్తకు గురవుతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి జూలై 7న అన్ని జిల్లా కేంద్రాల్లో, జూలై 10న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్స్ పై ఫిర్యాదు చేస్తాం

ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నాయకులు సురేష్




కడప టౌన్, మేజర్‌న్యూస్: నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్స్ ను పరిశీలించి వాటిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దెల సురేష్ బాబు అన్నారు. మంగళవారం సంస్థ కార్యాలయంలో జిల్లా చైర్మన్ కిషోర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో మొత్తం మీద 20 శాతం మాత్రమే వాటర్ ప్లాంట్ లలో ఐ. ఎస్. ఎస్. ఐ., ఎఫ్.ఎస్.ఎస్.ఐ.ఐ.ఎస్.ఓ., లీగల్ మెట్రాలజీ సర్టిఫికెట్ లతో మైంటినెన్స్ చేస్తున్నారు. మిగతా ఎనభై శాతం మంది ఎలాంటి సర్టిఫికెట్ లెకుండా చట్టానికి విరుద్ధంగా ప్రజలకు మోసం చేస్తున్నారు. అనగా టి. డి. ఎస్.,పి. హెచ్., వాల్యూస్ అంటే కూడా తెలియని పరిస్థితి నెలకొంది అన్నారు. చెన్నూరులో 4 వాటర్ ప్లాంట్స్ ఉంటే ఒక్కదానికి ఎలాంటి సర్టిఫికెట్ లేవన్నారు .సబ్ జైలు పరిధిలోని సైనిక్ నగర్ వద్ద వున్న గ్లోబల్ వాటర్ ప్లాంట్‌కు ఎలాంటి సర్టిఫికెట్ లేవు అన్నారు. ఇలా జిల్లా మొత్తం ఎనభై శాతం ఇల్లీగల్ గా నడుపుతున్నారు, ఫుడ్ ఇన్స్పెక్టర్స్ కు చెప్పినా ఫలితం లేదు. పట్టించుకోని పరిస్థితి అందుకే ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ద్వారా అన్నింటిపై రిపోర్ట్,, అలాగే చెక్ చేసి జాయింట్ కలెక్టర్‌కు పూర్తి జిల్లా రిపోర్ట్ ఇస్తున్నట్లు తెలిపారు . ఈ సమావేశానికి వైస్ చైర్మన్ ఉమామహేశ్వర్ రావ్, కోట. సుబ్బారావు, శ్రీధర్, ఈశ్వర్ పాల్గొన్నారు

## చేనేతల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం అందించిన బీసీ నాయకులు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చెన్నూరుకు విచ్చేసిన చేనేత,జౌళి శాఖ మంత్రివర్యులు సవితమ్మని బీసీ నాయకులతో కలిసి టీడీపీ బీసీ సెల్ జిల్లా అధికారి వేల్పుల సుబ్రహ్మణ్యం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన చేనేత కార్మికుల పడుతున్న కష్టాలను,చేనేతల యొక్క డిమాండ్లను మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్బంగా వేల్పుల సుబ్రహ్మణ్యం చేనేత కార్మికులకు ఉచితంగా ఇల్లు,వర్క్ షెడ్ నిర్మించి ఇవ్వాలని అలాగే చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు మంజూరు చేస్తే తద్వారా పూర్తి ఉచిత వైద్యం ప్రభుత్వమే అందించాలని ప్రతి చేనేత కార్మికుడికి జీవిత బీమా అందించి ప్రమాదవశాత్తు సంఘటన జరిగితే ప్రభుత్వమే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వినతిపత్రంలో విన్నవించినట్లు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలోని ప్రతి చేనేత కార్మికుడికి 30 వేల రూపాయలు ప్రతి ఏటా ఆర్థిక చేయూతని కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి చేనేత కార్మికులకు వెంటనే చేనేత గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని మంత్రికి విన్నవించమన్నారు. చేనేతల సమస్యల పై మంత్రి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘాల నాయకులు బడిగింజల మురళి, గుగ్గిళ్ళ చాణుక్య,సుబ్బారావు, బొమ్మన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం మహానేత డాక్టర్ వైయస్సార్ జయంతి వేడుకలు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** మాజీ సీఎం మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు బ్రహ్మంగారిమఠం ఐదు కూడలి నందు ఘనంగా వైఎస్ఆర్సిపి శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మనోహర్, వైఎస్సార్సీపీ నాయకులు బద్దెల శ్యామ్ సుందర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకులు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, ఎత్తపు సుబ్బారెడ్డి, పసుపులేటి వెంకటేష్ రాయల్, మాలే పాటి చంద్ర ఓబుల్ రెడ్డి ,బండి సుబ్బరాజా, తిప్పన నాగార్జున తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పెద్ద కుడాల గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సత్కారము జరిపించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో ఈ పాఠశాల నుండి కే.కరుణా దేవి ఎస్ ఏ,(మాస్స్), వార్డు పులివెందులకు, బి.గురు కృష్ణవేణి ఎస్ ఏ.(హిందీ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బలపనూరుకు, యు. కుమారస్వామి రెడ్డి,, పి ఈ టీ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సొంత కొవ్వూరు కు బదిలీపై వెళ్లడం జరిగిందన్నారు. అలాగే న్. సుబ్బరత్నమ్మ రికార్డ్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పులూరు కు వెళ్లడం జరిగిందన్నారు. వీరందరూ పాఠశాలలో సుదీర్ఘంగా 8 సంవత్సరాలు చేసిన సేవలకు గుర్తింపుగా పాఠశాల ఉపాధ్యాయ బృందం వారిని ఘనంగా సన్మానించడం మాకు ఎంతో ఇష్టం సంతోషంగా ఉందని ఎంఈఓ రామకృష్ణయ్య అన్నారు. ఇందులో బదిలీపై వెళ్లిన కే. కరుణా దేవి పాఠశాల విద్యార్థులందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారన్నారు




ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ -2 బి రామకృష్ణయ్య ,పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు.